

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

| RNI APTEL 2013/54510 |

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్.



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 315 | పేజీలు - 08 | వెల - 05/- | గురువారం 12-11-2026

ఏపీలో పెట్టుబడులకు జపాన్ ఆసక్తి

- విశాఖలో చంద్రబాబు బిజీబిజీ..జపాన్ రాయబారితో కీలక భేటీ
- ఏపీలో పారిశ్రామిక రాయితీలకు ఎస్క్రో ఖాతా విధానం
- యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు జపాన్ సుముఖత
- 2026 డిసెంబరు నాటికి శ్రీసిటీలో అమార్ఫస్ మెటల్ తయారీ
- విశాఖలో నూతన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు
- కాకినాడ నుంచి జపాన్‌కు భారీగా గ్రీన్ అమ్మోనియా సరఫరా



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించేందుకు పూర్తి పారదర్శకమైన రాయితీల విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో పర్యటించిన జపాన్ రాయబారి కెయిచీ ఓనో నేతృత్వంలోని బృందంతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పారిశ్రామిక పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, కీలక ఖనిజాల సరఫరా, ఉక్కు పరిశ్రమ, గ్రీన్ ఎనర్జీ వంటి పలు కీలక రంగాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన యువశక్తి అందుబాటులో ఉందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణ అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా మారతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌కు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఈ ప్రక్రియలో జపాన్ సంస్థలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఇందుకు జపాన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

కీలక ఖనిజాలైన 'రేర్ ఎర్త్ మినరల్స్'ను జపాన్‌కు నిరంతరాయంగా సరఫరా చేసే అంశంపైనా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సహకారం భారత్-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని జపాన్ రాయబార బృందం అభిప్రాయపడింది.

మిగతా 2లో

మూసీ ప్రక్షాళనకు అన్ని అనుమతులు.. త్వరలో టెండర్లు

- తొలివిడతగా 21 కిలోమీటర్ల మేర పునరుజ్జీవనం
- తమ్మిడికుంటను 30 ఎకరాలకు విస్తరించి సుందరీకరణ
- మూసీ ప్రక్షాళన అందరి జీవితాలతో ముడిపడి ఉంది: సీఎం



హైదరాబాద్: హైదరాబాద్ ప్రజల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వెల్లడించారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. మొత్తం 55 కిలోమీటర్ల మేర ఉన్న మూసీ నదిలో తొలివిడతగా 21 కిలోమీటర్ల మేర పునరుజ్జీవన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీ ప్రాంతంలో ఆధునికంగా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చెరువులకు కబ్జాల నుంచి విముక్తి నగరంలోని చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి కల్పించే క్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి పరిష్కరించేందుకు

మిగతాది 2లో

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం

పేద, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యే ధ్యేయం

అత్యాధునిక వసతులతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు



తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించేలా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.ప్రపంచంలోని అభివృద్ధి చెందిన తొలి పది దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ విద్యావ్యవస్థను తీర్చిదిద్దాలని సంకల్పించిందని చెప్పారు.మహాత్మా గాంధీ స్ఫూర్తి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని, వయోజన విద్యతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానానికి ప్రాధాన్యతనిస్తూ దేశ విద్యావ్యవస్థకు గొప్ప దిశానిర్దేశం చేశారని

రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం..

2027 ద్వితీయార్ధంలో తొలి గ్యాలరీ ప్రారంభం

ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా

భారతదేశ ఘనమైన చరిత్ర, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన బృహత్తర ప్రాజెక్టు 'యుగే యుగీ భారత్ నేషనల్ మ్యూజియం' నిర్మాణానికి మార్గం సుగమమైంది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (జజజూూ)

మిగతాది 2లో

ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి..

పేరు 'పీఆర్పీ'

- పరివర్తన రాజనీతి పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి
- కొత్త పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయసాయి
- ఏపీ రాజకీయాల్లోకి మరో కొత్త వేదిక



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. పార్టీ పేరు 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) అని ఆయన వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన సభలో వేదపండితుల ఆశీర్వచనాల నడుమ ఆయన పార్టీ పేరును ప్రకటించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండాను కాషాయ, తెలుపు రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మద్దతుదారులు, అభిమానులతో విజయసాయిరెడ్డి 'పీఆర్పీ' అంటూ నినాదాలు చేయించారు. సభకు వచ్చిన కార్యకర్తలు 'జై శ్రీరామ్', 'విజయసాయిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు.

మిగతాది 2లో

2024తో పోలిస్తే స్థానిక పోరులో వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది

- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాల నేతలతో జగన్ కీలక భేటీ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని ఆరోపణ
- ఎన్నికల నిర్వహణలో సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాలకు చెందిన పార్టీ నేతలతో జగన్ ఈరోజు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలపై నేతలతో ఆయన చర్చించారు.

కొత్త పార్టీపై కేపీ పాల్ తీవ్ర వ్యాఖ్యలు



2లో

కశ్మీర్‌లో ఉగ్ర కాల్పులు..

ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

- జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంలో సీఆర్పీఎఫ్‌పై ఉగ్రదాడి
- అఖ్రాన్ చెక్‌పోస్టు వద్ద కాల్పులు
- ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం



కాంగ్రెస్‌పై కవిత తీవ్ర ఆరోపణలు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కవిత

ఓటుతోనే మార్పు సాధ్యమని వ్యాఖ్య

యువత డబ్బులకు అమ్ముడుపోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు




2లో

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు

మాజీ ఉపరాష్ట్రపతికి తీవ్ర అస్వస్థత

- కొద్ది నిమిషాల పాటు స్పృహ కోల్పోయిన 75 ఏళ్ల ధన్‌ఖడ్
- ఢిల్లీలోని ఎయిమ్స్ కార్డియో న్యూరో సెంటర్‌కు తరలింపు
- కార్డియాలజీ నిపుణుల ప్రత్యేక పర్యవేక్షణలో కొనసాగుతున్న వైద్య పరీక్షలు
- ఆసుపత్రి వర్గాల నుంచి అధికారిక హెల్త్ బులెటిన్ విడుదల కావాల్సి ఉంది

భారత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ (75) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.



మూసీ ప్రక్షాళనకు అన్ని అనుమతులు.. త్వరలో టెండర్లు

చెరువులకు కబ్జాల నుంచి విముక్తి

నగరంలోని చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి కల్పించే క్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను అభివృద్ధి వైపు నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.“మూసీ నదిని ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నాను. నా సంకల్పం మంచిదైనప్పుడు, భవిష్యత్ తరాలకు ప్రయోజనకరంగా ఉన్నప్పుడు ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాను. కొందరికి బాధ కలగవచ్చు. కానీ నాకంటూ ఎలాంటి స్వార్థం లేదు. ఎవరిపైనా కోపం లేదు. ప్రకృతిని కాపాడాలన్నదే నా ఆకాంక్ష” అని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ్మిడికుంట చెరువును పునరుద్ధరించే సమయంలో కొంత ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని, ప్రభుత్వ నిర్ణయం వల్ల కొందరి మనసు నొచ్చి ఉండవచ్చని చెప్పారు. అయితే ఈ చర్య రాబోయే తరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

నాగార్జున సహకారం అభినందనీయం

తమ్మిడికుంట చెరువు విస్తీర్ణాన్ని 14 ఎకరాల నుంచి 30 ఎకరాలకు పెంచి అద్భుతంగా తీర్చిదిద్దేందుకు సినీనటుడు అక్కినేని నాగార్జున తన వంతు సహకారం అందించారని సీఎం తెలిపారు. సమాజం కోసం ముందుకొచ్చి రెండు ఎకరాల స్థలాన్ని అందించిన నాగార్జునను అభినందించారు.

“ఉదాత్తమైన నిర్ణయంతో నాగార్జున సినిమాల్లోనే కాదు.. నిజజీవితంలోనూ హీరోగా నిలిచారు” అని సీఎం ప్రశంసించారు. కార్యక్రమానికి తక్కువ సమయం ఉన్నప్పటికీ ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జునకు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పెద్దమనసుతో ముందుకొచ్చి భాగస్వాములైన వారిని సత్కరిస్తామని శాసనసభ వేదికగా ప్రకటించామని, అందులో భాగంగానే కార్యక్రమానికి వచ్చిన వెంటనే నాగార్జునను శాలువాతో సత్కరించినట్లు చెప్పారు.

కనుమరుగవుతున్న చెరువులను కాపాడాలి

హైదరాబాద్ నగరానికి చెరువులు, రాతి నిర్మాణాలు ప్రత్యేక గుర్తింపని సీఎం అన్నారు. ఒకప్పుడు నగరంలో 1,372 చెరువులు ఉండేవని, వివిధ కారణాలతో దాదాపు 50 శాతం చెరువులు కనుమరుగయ్యాయని తెలిపారు. వలసలు, జీవనాధారం కోసం మూసీ పరివాహక ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకోవడం, కొందరు ఆక్రమణలకు పాల్పడటం, ప్రభుత్వాల నిర్లక్ష్యం వంటి కారణాలతో చెరువులు కనుమరుగయ్యాయని పేర్కొన్నారు.

తమ్మిడికుంటతో పాటు బతుకమ్మకుంట, బుమ్–రుక్నుద్దౌలా, సున్నం చెరువు, నల్లచెరువు, ఫాక్స్‌సాగర్, మియాపూర్ చెరువు తదితర దాదాపు 20 చెరువులను పునరుద్ధరించి సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో 10 ఎకరాల నుంచి 500 ఎకరాల వరకు విస్తీర్ణం ఉండాల్సిన చెరువులు ఆక్రమణల కోరల్లో చిక్కుకుని దుస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నీళ్లు ఉండాల్సిన చోట నిర్మాణాలు చేస్తే..

వర్షాలు కురిసినప్పుడు రోడ్లన్నీ జలమయమై గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించడానికి కారణాలను ఒకసారి ఆలోచించాలని సీఎం సూచించారు. నీళ్లు ఉండాల్సిన ప్రాంతాలను ఆక్రమించుకుంటే.. మనం నివసించే ప్రాంతాల్లోకి నీళ్లు వస్తాయని అన్నారు. దీంతో బస్తీల్లో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. 1908లో భారీ వరదల కారణంగా వేలాది మంది మరణించారని సీఎం గుర్తుచేశారు. అప్పటి నిజాం ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచి ప్రఖ్యాత ఇంజినీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను నియమించిందని తెలిపారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మాణాలను 1920 నాటికి పూర్తి చేశారని, వందేళ్ల క్రితం నిర్మించిన ఆ జలాశయాలు నేటికీ హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు.

మూసీకి పూర్వ వైభవం తీసుకురావాలి

నిజాం కాలంలోనే మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని సీఎం అన్నారు. మూసీ వెంట పురానాపూల్ వంతెన, సిటీ కాలేజీ, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి, బ్రిటిష్ రెసిడెన్సీ వంటి అనేక చారిత్రక కట్టడాలు నిర్మించారని తెలిపారు. ఈ ప్రాంతం ఒకప్పుడు అనేక వ్యాపారాలకు కేంద్రంగా విలసిల్లిందన్నారు.

తరువాత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ చూపకపోవడంతో పరిస్థితులు మారిపోయాయని, చివరకు మూసీ నది కూడా మురికికూపంగా మారే ప్రమాదం ఏర్పడిందని అన్నారు.

నల్లగొండపై కాలుష్య ప్రభావం

మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం తెలిపారు. మూసీ కాలుష్యం అక్కడి ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. తాను ఆ ప్రాంతంలో ప్రత్యక్షంగా పర్యటించి రైతులతో మాట్లాడానని చెప్పారు.

నల్లగొండ జిల్లాకు ఒకవైపు ఫ్లోరైడ్ సమస్య ఉండగా.. మరోవైపు కాలుష్య సమస్య కూడా తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. పాలకులు తమపై కక్ష కట్టి కాలుష్యాన్ని వదిలి తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

నదీ పరివాహక ప్రాంతాలతో ఆర్థిక అభివృద్ధి

సబర్మతీ నది పరివాహక ప్రాంతంతో పాటు ఉత్తరప్రదేశ్‌లో గంగా, ఢిల్లీలో యమునా నదుల పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని సీఎం చెప్పారు. ప్రపంచంలోని అనేక నాగరికతలు నదీ పరివాహక ప్రాంతాల్లోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. “ఇది మూసీ ప్రక్షాళన.. సుందరీకరణ కాదు. మూసీ ప్రక్షాళన అందరి జీవితాలతో ముడిపడి ఉంది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. ఇందులో ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే. మూసీ అభివృద్ధి విషయంలో రాజకీయ నాయకులు భేషజాలను పక్కనపెట్టి కలిసి రావాలి” అని సీఎం పిలుపునిచ్చారు. నదీ పరివాహక ప్రాంతాల అభివృద్ధిపైనే ఆర్థిక వ్యవస్థ ఎదుగుదల ఆధారపడి ఉంటుందని, దక్షిణ కొరియాలో అద్భుతమైన నదీ పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేసి 24 గంటల పాటు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

తమ్మిడికుంటకు ప్రత్యేక ప్రణాళిక

కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు భూగర్భ జలాలను పెంచే గొప్ప కార్యక్రమంగా తమ్మిడికుంట పునరుద్ధరణను సీఎం అభివర్ణించారు. ఇందుకు సహకరించిన వారందరినీ అభినందించాలని అన్నారు. హైదరాబాద్‌ను కూడా ఇదే తరహాలో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉందని, రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎవరైనా బాధితులు ఉంటే వారిని నూటికి నూరు శాతం ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మూసీలో మానవ మృతదేహాలు, పశువుల కళేబరాలు, ఇతర వ్యర్థాలు చేరి మురికికూపంగా మారిందని సీఎం అన్నారు. మానవ తప్పిదాలు, ప్రభుత్వాల వైఫల్యాలు కలిసి మూసీని కలుషితం చేశాయని పేర్కొన్నారు. తమ్మిడికుంటను అద్భుతంగా తీర్చిదిద్దిన తర్వాత దాని నిర్వహణ కూడా అదే స్థాయిలో ఉండాలని సూచించారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్‌తో పాటు ఇందిరా మహిళా శక్తి మహిళలు చెరువు నిర్వహణలో భాగస్వాములు కావాలని అన్నారు.

మహిళా శక్తి ఆధ్వర్యంలో చిన్నచిన్న వ్యాపార కార్యకలాపాలు జరిగేలా ‘చెరువు ఆధారిత ఆర్థిక వ్యవస్థ’ను అభివృద్ధి చేయాలని సూచించారు.

సంస్కృతి, సంప్రదాయాలకు వేదికగా తమ్మిడికుంట

మన సంస్కృతిని కాపాడేందుకు తమ్మిడికుంట ఒక మంచి కేంద్రంగా అభివృద్ధి చెందాలని సీఎం ఆకాంక్షించారు. గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి స్థిరపడిన ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.

దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలను నిర్వహించుకునేందుకు ఈ చెరువు పరిసరాలను వినియోగించుకోవాలని తెలిపారు. తమ్మిడికుంట వద్ద ఒక జమ్మి చెట్టును కూడా నాటాలని సీఎం సూచించారు.

పలువురు ప్రముఖుల హాజరు

పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినీనటుడు అక్కినేని నాగార్జున విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలు గద్వాల విజయలక్ష్మి, శాసనమండలి విప్ పట్నం మహేందర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

గొప్ప దిశానిర్దేశం చేశారని గుర్తుచేశారు. ఆయన జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నివాళులర్పించడంతో పాటు, ఆయన ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ? రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి అంశాలతో కూడిన సమగ్ర కులగణన సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ సర్వే విశ్లేషణలో సమాజంలోని వివిధ కుటుంబాలు, కులాలు, వర్గాల అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైందన్నారు. ఈరోజు హన్మకొండ జిల్లా కాజీపేటలో పర్యటించిన డిప్యూటీ సీఎం కాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తో ప్రపంచ దేశాలతో పోటీ పడేలా తెలంగాణా విద్యా వ్యవస్థను మార్చామన్నారు .27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, ఇది ప్రపంచంలోనే ప్రత్యేకమన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పేద, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ భవనం అందుబాటులోకి వస్తే వందలాది మంది విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. మౌలిక వసతుల కల్పనలో రాజీ పడేది లేదని, నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రూ.3,230 కోట్లతో ‘యుగే యుగీ భారత్’ మ్యూజియం..

అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3,230 కోట్లుగా నిర్ణయించారు. న్యూఢిల్లీలోని రైసినా హిల్స్‌పై రాష్ట్రపతి భవన్‌కు ఇరువైపులా ఉన్న చారిత్రక నార్త్, సౌత్ బ్లాకుల్లో ఈ సరికొత్త జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 1912 నుంచి 1931 మధ్య కాలంలో నిర్మించిన ఈ కట్టడాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నూతన భవనాల్లోకి మారిన తర్వాత, వాటిని ప్రజా సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారు. ఈ క్రమంలో భవనాల అసలు శైలి, చారిత్రక నిర్మాణ వారసత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా పునరుద్ధరించనున్నారు. ఈ మ్యూజియం ద్వారా భారతదేశ అనాది నాగరికతా ప్రయాణం, వైవిధ్యం, భౌతిక మరియు అభౌతిక వారసత్వాన్ని సమగ్రంగా ప్రదర్శించనున్నారు. అత్యాధునిక ఇమ్మర్సివ్ సాంకేతికత, సందర్శకులను ఆకట్టుకునే ప్రత్యేక థీమాటిక్ గ్యాలరీలతో అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలకు ధీటుగా దీనిని రూపొందిస్తున్నారు. పూర్తయిన తర్వాత సుమారు 1,78,509 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలం (డిస్‌ప్లే ఏరియా) కలిగిన మ్యూజియంగా ఇది రికార్డు సృష్టించనుంది. ఈ ప్రాజెక్టును 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మొదటి పబ్లిక్ గ్యాలరీ అయిన ‘అడోర్న్‌మెంట్’ను నార్త్ బ్లాక్‌లో 2027 ద్వితీయార్ధంలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మ్యూజియాన్ని ఏటా దాదాపు ఒక కోటి మందికి పైగా సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. కేబినెట్ ఆమోదించిన రూ.3,230 కోట్ల నిధులను గ్యాలరీల అభివృద్ధి, ప్రాచీన వస్తువుల భద్రత, పరిరక్షణ, సందర్శకుల సౌకర్యాలు, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటెలిజెంట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన మౌలిక వసతుల కల్పన కోసం వినియోగిస్తారు. భవిష్యత్తులో టికెట్ల విక్రయాలు, ఆహార మరియు పానీయాల విభాగాలు, ప్రత్యేక కార్యక్రమాల వేదికల అద్దెలు, డిజిటల్ అనుభవాలు, గైడెడ్ టూర్లు మరియు ప్రత్యేక రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మ్యూజియానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023 మే 18న తొలిసారిగా ప్రకటించగా, 2026 జూలై 27న పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు దీనికి ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. తాజా కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

ఏపీలో పెట్టుబడులకు జపాన్ ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ఉక్కు ప్లాంట్‌కు సంబంధించి, తుది దశ ప్రాసెసింగ్ కోసం అవసరమైన సెమీ ఫినిష్డ్ ఉత్పత్తులను జపాన్‌లోని మాతృసంస్థ నుంచి దిగుమతి చేసుకునే ప్రక్రియకు ప్రభుత్వం తగిన తోడ్పాటు అందించాలని కోరారు. మరోవైపు విద్యుత్ పంపిణీలో అధిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ల తయారీకి ఉపయోగించే ‘అమార్ఫస్ మెటల్’ను దేశంలోనే తొలిసారిగా ఉత్పత్తి చేయాలని ప్రొటీరియల్ ఇండియా నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాల సహకారంతో 2026 డిసెంబరు నాటికి శ్రీసిటీలో ఈ యూనిట్ ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ప్రతినిధులు వివరించారు. భారతీయ నిపుణుల ప్రతిభను అంతర్జాతీయ అవసరాలకు వినియోగించుకునే దిశగా విశాఖపట్నంలో భారత్-జపాన్ సహకారంతో కొత్తగా ‘గ్లోబల్ కేపబిలిటీ సెంటర్’ (జీసీసీ) ఏర్పాటు చేసినట్లు జపాన్ ప్రతినిధులు తెలిపారు. దీనితో పాటు హరిత ఇంధన రంగంలో కీలక ముందడుగు పడింది. కాకినాడ నుంచి ఏటా సుమారు 70 వేల టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఐదేళ్ల పాటు కొనుగోలు చేసేందుకు జపాన్‌కు చెందిన ప్రముఖ విద్యుత్ దిగ్గజం ‘జెరా’, ఏపీకి చెందిన ‘ఏఎం గ్రీన్’ సంస్థతో ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య పటిష్టమైన గ్రీన్ అమ్మోనియా సరఫరా వ్యవస్థ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఇరు వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి.

ఏపీలో కొత్త పార్టీని
ప్రకటించిన విజయసాయిరెడ్డి.. పేరు ‘పీఆర్పీ’

(మొదటి పేజీ తరువాయి)

‘విజయసాయిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి’ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్పష్టమైన రాజకీయ శూన్యత ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్సీపీ రెండింటి తీరుతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయం అవసరమని భావించి కొత్త పార్టీని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి ముగింపు పలకడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. దేశభక్తి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీని కేవలం రెండు కుటుంబాలు మాత్రమే పాలించాలా? అని ఆయన ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు వైసీపీ కీలక నేతగా పనిచేసిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు సొంతంగా పార్టీని స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు.

కాంగ్రెస్‌పై కవిత తీవ్ర ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

కవిత విమర్శించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సర్వమత ప్రార్థనల అనంతరం ఆమె గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో త్వరలోనే 77 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కవిత తెలిపారు. తెలంగాణలోని 4 కోట్ల జనాభాలో దాదాపు 80 లక్షల మంది వరకు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అయితే అందులో కనీసం 10 లక్షల మంది కూడా ఓటర్లుగా నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన పట్టభద్రులంతా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోందని కవిత ఆరోపించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, డబ్బులకు అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు తమ పార్టీ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది ఎన్నికల యుద్ధరంగంలోకి దించుతున్నామని ఆమె పేర్కొన్నారు.

2024తో పోలిస్తే స్థానిక పోరులో వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... “చంద్రబాబు ప్రభుత్వం చేసిన అక్రమాలను ప్రజలంతా చూశారని, వాస్తవాలను ప్రజలు కూడా బాగా అర్థం చేసుకున్నారని” పేర్కొన్నారు. ఎన్నికలు ఏమాత్రం సజావుగా జరిగి ఉన్నా వైసీపీకి అనుకూలంగా ఇంకా భారీగా ఓటింగ్ శాతం నమోదయ్యేదని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్లు, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అడ్డంకులు సృష్టించి అక్రమాలకు తెగబడ్డారని ఆరోపించారు. అన్ని రకాల అవకతవకలు, దాడులు జరిగినప్పటికీ వైసీపీకి ప్రజా మద్దతు తగ్గలేదని జగన్ స్పష్టం చేశారు. “2024 ఎన్నికలతో పోలిస్తే వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది” అని ఆయన వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు చోటుచేసుకున్నప్పటికీ పార్టీ ఓటింగ్ శాతం పెరగడం వైసీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతలు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కశ్మీర్‌లో ఉగ్ర కాల్పులు.. ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

(మొదటి పేజీ తరువాయి)

జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. కుల్గాం జిల్లాలోని అఖ్రాన్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ భద్రతా సిబ్బందిపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మిర్ బజార్ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మోటార్‌సైకిళ్లపై వచ్చిన దుండగులు మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో చెక్‌పోస్టు వద్ద విధుల్లో ఉన్న జవాన్లపై కాల్పులు జరిపారు. అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. వెంటనే క్విక్ రియాక్షన్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన జవాన్లను చికిత్స నిమిత్తం అనంత్‌నాగ్ జిల్లాలోని ఆసుపత్రికి తరలించారు. దాడి అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో భద్రతా బలగాలు పరిసర ప్రాంతాలను చుట్టుముట్టి గాలింపు చేపట్టాయి. ఉగ్రవాదుల ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతోంది. ఘటన నేపథ్యంలో కుల్గాం పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు బలగాలు ప్రయత్నిస్తున్నాయి.

కొత్త పార్టీపై కేఏ పాల్ తీవ్ర వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వరకు ఉన్న ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్తగా ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి పెట్టిన పార్టీ ‘పరివర్తన పార్టీ’ కాదని, అది ‘అపరివర్తన అవినీతి పార్టీ’ అని ఆయన ఎద్దేవా చేశారు. దాచుకున్న నల్లధనాన్ని కాపాడుకోవడానికే ఆయన మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి కొత్త పార్టీని స్థాపించారని ఆరోపించారు. గతంలో రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు అక్రమ సంపాదనను కాపాడుకునేందుకు సరికొత్త వ్యూహంతో ముందుకు వచ్చారని కేఏ పాల్ విమర్శించారు. శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వరకు విస్తరించి ఉన్న ఆయన ఆస్తులను, దోచుకున్న సొమ్మును వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇంత భారీగా ఆస్తులు ఉన్నప్పటికీ విజయసాయిరెడ్డి ఆస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఎందుకు విచారణ జరపడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, వైసీపీ అధినేత జగన్ ఓటు బ్యాంకును దెబ్బతీసేందుకే, ఇతర రాజకీయ శక్తుల కోసమే విజయసాయిరెడ్డి ఈ కొత్త పార్టీని ప్రారంభించారని కేఏ పాల్ ఆరోపించారు. రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా ఒకే వర్గం ఆధిపత్యం చెలాయిస్తోందని, రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు, 27 శాతం ఉన్న కాపులకు రాజ్యాధికారం ఎప్పుడు దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా నిలదీశారు.

మాజీ ఉపరాష్ట్రపతికి తీవ్ర అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

అస్వస్థతకు గురయ్యారు. ఉదయం వాకింగ్ చేస్తున్న సమయంలో ఆయన ఒక్కసారిగా కుప్పకూలి స్పృహ కోల్పోయారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే ఆయనను ఢిల్లీలోని ఎయిమ్స్ (ూ××మీ) కార్డియో-న్యూరో సెంటర్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన కార్డియాలజీ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ ఉదయం రోజువారీ మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో జగదీప్ ధన్‌ఖడ్ అకస్మాత్తుగా కిందపడిపోయారు. కొద్ది నిమిషాల పాటు ఆయన ఎటువంటి స్పందన లేకుండా అచేతనంగా ఉండిపోయారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది, తొలుత ఆయనను పీసీఆర్ (ూజ=) వాహనంలో నివాసానికి చేర్చారు. సమాచారం అందుకున్న వెంటనే ఐఎల్బీఎస్ (×ూదీ) వైద్య బృందంతో పాటు ఎయిమ్స్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ సేథ్.. ధన్‌ఖడ్ నివాసానికి చేరుకుని ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే, ఆయన ఆరోగ్య పరిస్థితిలో కొన్ని ఆందోళనకరమైన లక్షణాలు కనిపించడంతో, మెరుగైన చికిత్స కోసం వెంటనే అంబులెన్స్‌లో ఎయిమ్స్‌లోని కార్డియో-న్యూరో సెంటర్‌కు తరలించారు. ప్రస్తుతం ఎయిమ్స్ కార్డియాలజీ విభాగానికి చెందిన నిపుణుల బృందం ఆయనకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా మౌలానా అబుల్ కలాం

ఆజాద్ జయంతి వేడుకలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మహనీయ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి




వేడుకలను బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు, జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉర్దూ అకాడమీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పోషించిన కీలక పాత్రను, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు. విద్య ద్వారానే సమాజ అభ్యున్నతి, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం సాధ్యమనే ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఆయన అందించిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్.

– భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని దేశానికి వారు



చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య కోసం పోరాటం, దేశ ఐక్యత, సమగ్రత కోసం విశేష కృషి చేశారన్నారు. తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా రంగా అభివృద్ధికి పునాదులు వేశారని ప్రతి ఒక్కరికి విద్య అందించాలని ఆశయంతో ఎంతో కృషి చేశారన్నారు. వారి జన్మదినమైన నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశ నిర్మాణంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని మహనీయుడిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు.

విద్యార్థులు దోమల భారీ నుండి రక్షణకు దోమతెరలు పంపిణీ

దొర్నిపాడు నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని అమ్మి రెడ్డినగర్ గ్రామంలోగలకస్తూరిబా
బాలికలవిద్యాలయంలోచదువుతున్నవిద్యార్థినులకు,అదేవిధంగదొర్నిపాడుబాలురవసతిగృహంలోఉన్నవిద్యార్థులకుప్రభుత్వముఆరోగ్యశాఖవారిఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని కేజీబీవీపాఠశాల విద్యార్థులకు 84 దోమతెరలను అదేవిధంగా బాలురు వసతి గృహంలోని విద్యార్థులకు100 దోమతెరలను పంపిణీచేసినట్లుఎస్ఓజయమణి,వార్డెన్ రామకోటి రెడ్డి లు తెలిపారు,ఈపంపిణీకార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి జూ. చంద్రశేఖర్ రావు,



డాక్టర్ వెంకట శివ, సబ్ యూనిట్ అధికారివిశ్వనాథ్
హాజరయ్యారు. ఈ సందర్భంగ వారుమాట్లాడుతూవిద్యార్థులకు దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థులు తప్పనిసరిగా దోమతెరలను ఉపయోగించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండాజాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారుఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ దోమతెరలను అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం సహకరించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పాఠశాల యాజమాన్యం వార్డెన్ కృతజ్ఞతలు తెలిపారు

మూగ, చెవిటి బాలుడు అదృశ్యం: కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు

● థెరపీ సెంటర్ నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయిన 8 ఏళ్ల యశ్వంత్ రెడ్డి ● ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని త్రీటౌన్ పోలీసుల విజ్ఞప్తి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో ఎనిమిదేళ్ల మూగ, చెవిటి బాలుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. బి-క్యాంప్ డాక్టర్స్ కాలనీకి చెందిన నాగిరెడ్డి కుమారుడు ఎం. యశ్వంత్ రెడ్డి (8) పుట్టుకతోనే వినికిడి లోపం, మూగ సమస్యతో బాధపడుతున్నాడు. బాలుడికి మాటలు నేర్పించేందుకు జోహరపురం రోడ్డులోని అశ్వినీ ఆసుపత్రి వెనుక ఉన్న 'ఏబీసీ చైల్డ్ డెవలప్‌మెంట్, బాబా హియరింగ్ ఎయిడ్ అండ్ ఆటిజం థెరపీ సెంటర్'లో చేర్పించారు.

రోజూలాగే శిక్షణ నిమిత్తం వెళ్లిన యశ్వంత్ రెడ్డి.. మంగళవారం సాయంత్రం సుమారు 6:20 గంటల ప్రాంతంలో చేతిలో స్కూల్ బ్యాగ్‌తో ఆ సంస్థ నుంచి బయటకు వెళ్లిపోయాడు.



అనంతరం ఎంతసేపటికీ ఇంటికి చేరకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో కర్నూలు త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించారు.

గుర్తింపు చిహ్నాలు:
బాలుడు తప్పిపోయిన సమయంలో పసుపు రంగు ఫుల్ టీ-షర్ట్, నలుపు రంగు ప్యాంట్ (యూనిఫాం) ధరించి ఉన్నాడు. వీపుపై స్కూల్ బ్యాగ్ ఉంది. బాలుడికి మాటలు రావు, వినికిడి శక్తి కూడా లేదు.
కళ్లెదుటే ఉండాల్సిన చిన్నారి కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ బాలుడి ఆచూకీ తెలిసినవారు మానవతా దృక్పథంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని త్రీటౌన్ సీఐ (9121101061), ఎస్సై (9347331804) లేదా స్టేషన్ ల్యాండ్‌లైన్ 08518-277187 నంబర్లకు ఫోన్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

● ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి ● సిబ్బందికి సౌకర్యాలు, నాణ్యమైన భోజనం అందించాలి ● ఆర్వోలు, ఏఆర్వోల శిక్షణలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ. సిరి స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.

బుధవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికలు--2026 నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు), స్టేజ్--1 అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు
నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో నిబంధనలు విధిగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల వద్ద సీసీటీవీలు, వీడియోగ్రఫీ ఏర్పాట్లు తప్పనిసరి అని స్పష్టం చేశారు. రద్దీ నివారణకు మూడు నుంచి నాలుగు ప్రత్యేక కౌంటర్లు, అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల వద్ద షామియానాలు, కుర్చీలు, తాగునీటి సదుపాయాలు కల్పించాలన్నారు. పోలింగ్‌కు నాణ్యమైన ఆహారాన్ని టోకెన్ పద్ధతిలో అందించాలని స్పష్టం చేశారు.





ఓటింగ్, కౌంటింగ్‌పై స్పష్టమైన ఆదేశాలు
పోలింగ్ ముగింపు సమయానికి క్యూలైన్లలో ఉన్న చివరి ఓటరు వరకు ఓటు వేసే అవకాశం కల్పించాలని తెలిపారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ శాతాన్ని యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

ఓట్ల లెక్కింపును మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించి, అవసరమైతే డబుల్, ట్రిపుల్ కౌంటింగ్ టేబుళ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాయంత్రం 5.30 గంటలకల్లా వార్డు సభ్యుల కౌంటింగ్, సాయంత్రం 6 గంటలకల్లా సర్పంచ్ ఫలితాలు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. రీ-కౌంటింగ్ అభ్యర్థనలు వస్తే నిబంధనల మేరకే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోలదే కీలక బాధ్యత అని ఆమె గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నరసింహారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్స్ వద్ద భద్రతా చర్యలు ముమ్మరం చేయాలి

●పెండింగ్ రోడ్డు పనులు గడువులోగా పూర్తి కావాలి

●రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద భద్రతా పనులను తక్షణమే వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి నిర్వహించిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రహదారి నిర్మాణాలు, విస్తరణలు, ఇంజనీరింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఐదు రోజుల్లో మార్కింగ్స్ పూర్తి చేయాలి
జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 17 బ్లాక్ స్పాట్లలో తాత్కాలిక భద్రతా పనులు దాదాపు ముగిశాయని, దీర్ఘకాలిక చర్యల్లో భాగంగా అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే వేసిన స్పీడ్ బ్రేకర్ల వద్ద వైట్ పెయింటింగ్, రోడ్డు మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లు, రేడియం సూచిక బోర్డుల ఏర్పాటును ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు.

రాళ్లదొడ్డి నుంచి ఎమ్మిగనూరు వరకు జరుగుతున్న పైప్‌లైన్ పనులను త్వరగా ముగించి, తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. కర్నూలు నగర బైపాస్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రతిపాదనలకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్), అంచనాల రూపకల్పనను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. బళ్లారి క్రాస్ రోడ్డు నుంచి పెద్దపాడు వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా, అక్కడ డివైడర్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చాలని సూచించారు. హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

హైవేలపై అక్రమ పార్కింగ్‌పై కొరడా: ఎస్పీ విక్రాంత్ పాటిల్
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెల గణాంకాల ప్రకారం ఆర్అండ్‌బీ రోడ్లతో పాటు ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-40లపై అత్యధిక ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు తెలిపారు. వెలుతురు లేకపోవడం, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా గుర్తించామన్నారు. జాతీయ రహదారులపై అక్రమ పార్కింగ్‌ను నియంత్రించేందుకు పోలీస్, రవాణా శాఖల అధికారులు సంయుక్తంగా నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్ల వద్ద చేపట్టిన పనులను పోలీస్, రవాణా, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ఏఐ అధికారులు క్షేత్రస్థాయిలో సంయుక్తంగా తనిఖీ చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, డీటీసీ శాంత కుమారి, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, డీఎంహెచ్‌వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

22 మంది దివ్యాంగులకు రూ.11 లక్షల విలువైన కృత్రిమ అవయవాల ఉచిత పంపిణీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నంద్యాల శాఖ మరియు భారత్ వికాస్ పరిషత్, నంద్యాల శాఖ ఆధ్వర్యంలో జెట్టి వెంకటేశ్వరులు , పాలూరు రాజా, కూరాకు వీరాంజనేయ ప్రసాద్ , ధనుంజయ వర్మ , జనార్ధన్ తదితరులు పాల్గొని కార్యక్రమ






దివ్యాంగులకు అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో మొత్తం 40 మంది దివ్యాంగులను ఎంపిక చేయగా, వారిలో 22 మందికి ఉచితంగా కృత్రిమ కాళ్లను అందజేయడం జరిగింది. ఒక్కొక్క కృత్రిమ అవయవం విలువ సుమారు రూ.50,000 కాగా, మొత్తం 22 మందికి సుమారు రూ.11 లక్షల విలువైన కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించడం విశేషం. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి షేర్ ఇండియా వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పి. సుధాకర్ రెడ్డి , డా. ప్రకాష్ శ్రీవాస్తవ మరియు నంద్యాల వాస్తవ్యులు డా. పబ్బు చిరంజీవి దీక్షిత్ అందించిన సహకారం ఎంతో అభినందనీయం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆపద్బాంధవ సేవా సమితి అధ్యక్షులు గోళ్ళసుదర్శన్, కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ విచ్చేశారు.
ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు విజయవంతానికి తమ సహకారాన్ని అందించారు.
ఆనంద్ గురూజీ మాట్లాడుతు
గత 20 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో వేలాది సేవా కార్యక్రమాలను లక్షలాది రూపాయల వ్యయంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు.
ఈ 20 సంవత్సరాల సేవా ప్రయాణంలో అన్నదాన కార్యక్రమాలు, పేదలకు కంటి ఆపరేషన్లు, ఉచిత వైద్య శిబిరాలు, దుస్తుల పంపిణీ, నిరుపేద వధూవరుల వివాహాలకు ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు విద్యా సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి తమ వంతు సహకారం అందించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఇన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, ఈరోజు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించే కార్యక్రమం మాత్రం తన హృదయాన్ని ఎంతగానో కదిలించిందని, కంటతడి పెట్టించిందని భావోద్వేగంగా తెలిపారు.
"మేము దివ్యాంగులకు సేవ చేశామని చెప్పుకోవడం లేదు. మాకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినది వారే, వారి జీవితాల్లో కొంత వెలుగును నింపే అవకాశం మాకు కల్పించిన ప్రతి ఒక్క దివ్యాంగుడికి నా హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేస్తున్నాను అన్నారు. దివ్యాంగుల ముఖాల్లో కనిపించిన ఆనందమే మాకు నిజమైన సంతృప్తి అన్నారు."
ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడానికి భగవంతుడు తమకు ఆయురారోగ్యాలు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని, దాతలు, సేవా సంస్థలు, మిత్రులు అందించే సహకారంతో భవిష్యత్తులో మరిన్ని బృహత్తర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆనంద్ గురూజీ తెలిపారు.
"మనిషి జీవితంలో సంపాదించేది సంపద మాత్రమే కాదు మనం చేసే సేవ ద్వారా ఇతరుల జీవితాల్లో నింపే ఆనందమే నిజమైన సంపద అన్నారు." ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రొఫెసర్ పి. సుధాకర్ రెడ్డి కి, వైద్యులకు, ముఖ్య అతిథులకు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులకు, రెడ్‌క్రాస్ సభ్యులకు, దాతలకు మరియు కార్యకర్తలకు ఆనంద్ గురూజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ .

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా నవంబర్ 11న జన్మించిన మౌలానా అబుల్





కలాం ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, రచయిత, పోలీసు కార్యాలయంలో నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ గారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1888 పాత్రికేయుడని కొనియాడారు.
బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించి, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.
విశ్వవిద్యాలయాల అభివృద్ధి, సాంకేతిక విద్యా విస్తరణకు పునాదులు వేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. నేడు ఆయన జన్మదినంను దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆయన విద్యారంగానికి అందించిన సేవలకు నిదర్శనమని తెలిపారు. 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారంతో గౌరవించబడ్డారని, ఆయన దేశభక్తి, విద్యా దృక్పథం, జాతీయ సమైక్యతా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఖాదర్ భాషా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , ఆర్ ఐ సురేష్ గారు,పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ , ఆర్ ఎస్ ఐ హర్షవర్ధన్ రెడ్డి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన పంట కోతలు..

ఆశాజనకంగా వరి దిగుబడి..

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 11:బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకనూరు



గ్రామంలో ఏఓ పవన్ కుమార్ బుధవారం వరి పొలంలో పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి అని వరి సరాసరి దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. మండలంలో ఈ ఏడాది వరి సాధారణ విస్తీర్ణం 27000 ఎకరాలు గాను 16000 ఎకరాలు మాత్రమే రైతులు వరిసాగు చేశారన్నారు. ఈఏడాది ఎల్లినో వర్షాభావ పరిస్థితుల వలన సాధారణ విస్తీర్ణం కన్నా తక్కువ వరి సాగు చేశారని వేసిన పంటలు చేతికి రావడంతో కోతలు మొదలయ్యాయి అన్నారు. వరి పంట నష్టపరిహారాలు చెల్లింపుకు, పంట దిగుబడులను పసిగట్టేందుకు పంట కోత ప్రయోగాలు ఉపయోగపడనున్నాయి అని ఆయన తెలిపారు. పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని పంటను ఇందుకు ప్రామాణికంగా తీసుకుని ఇందులోని పంటను కోసి పంట పనలను బయటకు తెచ్చి వేరుగా వేస్తారు. ఈపనలను కొట్టి,తూర్పారబట్టి విత్తనాలను, వరి గడ్డిని వేరుచేస్తారు. ఎకరా విస్తీర్ణంలోని 162 చదరపు మీటర్లలో దిగుబడిని లెక్కించి బస్తాలలోని పంట నిల్వ ఆధారంగా సరాసరి పంట దిగుబడి నిర్ణయిస్తామన్నారు. కాకునూరు గ్రామంలోని రైతు పెద్ద వెంకటయ్య సర్వే నంబర్ 341 వరి ఆర్ఎన్ఆర్15048 రకం 5శ5 చదరపు మీటర్లు 21.8 కేజీలు దిగుబడి రాగా ఎకరానికి 45 బస్తాలు (78 కేజీల) దిగుబడిని అంచనా వేయడమైనది.ఈ ఏడాది వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని ఏఓ పవన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది యశోద ఫసల్ బీమా ఏజెంట్ మునావర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

బెట్టుపరిస్థితులనుండిపంటలను ఎలా కాపాడుకోవాలి రైతులకు అవగాహన

దొర్నిపాడు నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ రైతులు సాగు చేసిన పంటలను బెట్టు పరిస్థితుల నుండి ఎలా కాపాడుకోవాలి అనే దానిపై క్షేత్రస్థాయిలోరైతులకు జొన్న పంటలోఅవగాహనకార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయఅధికారి ప్రమీల





తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జొన్న పంట బెట్టు నుండి ఎదుర్కోవడం ఎలా అనేదానిపై రైతులకువ్యవసాయ అధికారులుఅవగాహన మెలుకువలనుజాగ్రత్తలను తెలియజేశారన్నారు,ప్రస్తుతం ఉన్న బెట్టు పరిస్థితుల నుండి జొన్నపంటలనుకాపాడుకోవడానికి 19 ,19,19తోపొటాషియం నైట్రోజన్ కల్పి పంటలపై పిచికారి చేయాలన్నారు ముఖ్యంగా రైతులు జొన్న పంట సాగు చేశారు 30 నుండి 40 రోజులు వ్యవధిలో పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని ఆమె తెలిపారు అదే విధంగా పత్తి పంట లో వచ్చే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారుఅన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులుఅశోక్ కుమార్ చెన్నయ్య, ప్రభావతమ్మ నాగేంద్రప్రసాద్ ,మండల వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

కర్నూలు జడ్పీ చైర్మన్ పదవి వాల్మీకి సామాజికవర్గానికే ఇవ్వాలి.

-9061 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన సి. ఉలిగయ్యకు ఘన సన్మానం.

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని జిల్లాలో అత్యధికంగా ఉన్న



వాల్మీకి సామాజికవర్గానికి కేటాయించాలని బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాల్మీకి దస్తగిరి నాయుడు డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీగా 9061 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన సి. ఉలిగయ్యను వాల్మీకి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దస్తగిరి నాయుడు మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కార్యకర్తగా కొనసాగుతూ, వివిధ పదవుల్లో బాధ్యతలు నిర్వర్తించిన సి. ఉలిగయ్య ఐదు దశాబ్దాలుగా ఒకే పార్టీ కోసం కష్టపడి పనిచేశారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, కేసులను సైతం ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడిన వ్యక్తిగా ఉలిగయ్యకు గుర్తింపు ఉందన్నారు. అటువంటి ఉలిగయ్య జడ్పీటీసీ ఎన్నికల బరిలో నిలిచి 9061 ఓట్ల అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఆయన విజయాన్ని పురస్కరించుకుని వాల్మీకి నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కర్నూలు జిల్లాలో వాల్మీకి సామాజికవర్గం గణనీయంగా ఉందని, సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని వాల్మీకి సామాజికవర్గానికి ఇవ్వాలని దస్తగిరి నాయుడు డిమాండ్ చేశారు. వాల్మీకి సామాజికవర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయ చిన్న ఈరప్ప, లక్ష్మీనారాయణ, రమేష్ తదితర వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.


కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి జనసేన అండ.

ఆదోని (పల్లె వెలుగు): కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలవడమే జనసేన



పార్టీ లక్ష్యమని ఆదోని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్పన్న అన్నారు. ఆదోని మండలం ధనాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు భాషా మిరప పంటను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేయడంతో సుమారు రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న మల్లప్పన్న మానవతా దృక్పథంతో స్పందించి భాషా కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.1 లక్ష ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచారు. కష్టకాలంలో కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యకర్తల కష్టాల్లో వారికి తోడుగా నిలవడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని జనసేన నాయకులు పేర్కొన్నారు. భాషా కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ార్యకర్తల కష్టాల్లో తోడుండే నాయకత్వం.. మల్లప్పన్న నాయకత్వం!

వివాహ వేడుకలకు హాజరయిన బీసీ ఇందిరారెడ్డి



బనగానపల్లె, నవంబర్ 11,పల్లెవెలుగు సంజామల మండలం రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మంచాల లక్ష్మీదేవి మరియు రామకృష్ణారెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు ముక్కమళ్ల-ఆల్వకొండ క్రాస్ రోడ్డులోని శ్రీ ఆంజనేయస్వామి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరా రెడ్డి ...

ఓట్ల కోసం గ్రామ నాయకులను కలుస్తున్న సర్పంచ్ అభ్యర్థులు

దొర్నిపాడునవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే గ్రామ సర్పంచి ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్న సర్పంచ్



అభ్యర్థి భర్త సీనియర్ టిడిపి నాయకుడు న్యాయవాది అయినకాకర్ల రమేష్ చౌదరి ఓట్ల కొరకు గ్రామస్థాయి నాయకుల నుకలిసేపనిలోబుధవారంనిమగ్నమయ్యారు, మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామపంచాయతీ కి సర్పంచ్ గ,రమేష్ చౌదరి సతీమణి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులుఓట్లుఅభ్యర్థించడానికి ఇందిరా నగర్ గ్రామంలోని కొంద రి నాయకులఇండ్లకు వెళ్లి కలిసి మీ మద్దతు మాకు ఇవ్వాలి, మీ ఓట్లు మాకే వేసి గెలిపించాలి అంటూ అభ్యర్థిస్తూ వేడుకుంటున్నారుఈసందర్భంగా ఆమె చౌదరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడానికి కంకణం గట్టుకుని గ్రామ సర్పంచ్ ఎన్నికల్లోపోటీచేయడానికిసిద్ధంగాఉన్నామన్నారు, గెలిచిన వెంటనేగ్రామంఅభివృద్ధితోపాటు తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తానన్నారు, ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను ఓటర్లను నాయకులను కోరుతున్నానన్నారు,ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు కాకర్ల శ్రీనివాసులు చౌదరి, రమణ యువకులు పాల్గొన్నారు

ఘనంగా ప్రముఖ అడ్వకేట్ మాధవరెడ్డి కుమార్తె మీరాదేవి వివాహం -హాజరైన మిత్రబృందం



బనగానపల్లె,నవంబర్ 11,పల్లెవెలుగు బనగానపల్లె ప్రముఖ అడ్వకేట్ తమిదెల మాధవరెడ్డి కుమార్తె మీరాదేవి వివాహం మార్కాపురం జిల్లా గిద్దలూరు నందు గల తిరుమల కన్వెన్షన్ నందు ఘనంగా జరిగినది ఈ వివాహము నాకు మాధవరెడ్డి మిత్రబృందము బనగానపల్లె నియోజకవర్గం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈడిగ వెంకటరమణ గౌడ్, నెహ్రూ విద్యాసంస్థల అధినేత కోడూరు హరినాథ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు బీవీ సుబ్బారెడ్డి, బనగానపల్లె మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుండం శేషిరెడ్డి, రఘూనాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ మురళి తదితరులు హాజరు అయి వధూవరులను ఆశీర్వదించడం అయినది

త్వరలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు

బనగానపల్లె, నవంబర్ 11, పల్లెవెలుగు త్వరలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎన్నికలు జరగనున్నట్లు భానుముక్కల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అత్తార్ అబ్దుల్ కలాం తెలిపారు. బుధవారం పట్టణంలోని భానుమక్కల వ్యవసాయ



సహకార సంఘం కార్యాలయం లో చైర్మన్ అత్తార్ అబ్దుల్ కలాం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి కమీషనర్ ఫర్ కో-ఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ కోపరేటివ్ సొసైటీస్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారు మెమో ద్వారా ఆదేశాలు అందాయని తెలిపారు.సొసైటీలో సభ్యత్వం కలిగి రుణాలు పొందిన రైతులు, సభ్యత్వం మాత్రమే ఉన్న రైతులు ఈ కేవైసి చేయించుకోవాలన్నారు. రుణాలు సక్రమంగా వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకున్న రైతులకు మాత్రమే ఓటు హక్కుకు అర్హులు లని తెలిపారు.సంఘం ద్వారా రుణాలు తీసుకుని బకాయి (వడ్డీ) చెల్లించని రైతులు వడ్డీ చెల్లించి తమ రుణాలను రెన్యువల్ చేసుకోవాలని లేనిపక్షంలో ఓటు హక్కును కోల్పోతారని తెలిపారు. సభ్యత్వం కలిగిన సభ్యులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫోటో , పొలం పాస్ పుస్తకం జిరాక్స్ సంఘం వద్దకు తీసుకువచ్చి ఈ కేవైసి చేయించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సీఈవో పి.మాధవరెడ్డి, ఏఈఓ జి .ఎండీ.షామీర్, కంప్యూటర్ ఆపరేటర్ బి.అమీనా పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ పైనుంచి పడి వ్యక్తికి గాయాలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని నరసాపురం గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ పైనుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు రుద్రవరం గ్రామానికి చెందిన నడిపి వెంకటస్వామి తన అల్లుడు మోటార్ సైకిల్ పై నరసాపురం వైపు నుంచి రుద్రవరం వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ పైనుంచి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. దీంతో అతని వెంటనే రుద్రవరం 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి.

ఎన్నికల విధులపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్రామ పంచాయతీ-2026 రెండో సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని రిటర్నింగ్ అధికారులు ఎంపీడీవో లు, ఎం ఓ టీ లు, టి ఓ టి అధికారులను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు.


బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు ఎంపీడీవో లు, ఎం ఓ టీ లు, టి ఓ టి ల కు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు.

శిక్షణ కార్యక్రమంలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పత్రాల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా తయారీ, బ్యాలెట్ పేపర్ రూపకల్పన, అభ్యర్థులకు ఎన్నికల గుర్తింపు కేటాయింపు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 408 గ్రామ పంచాయతీలను 175 క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌కు ఒకరి చొప్పున 175 మంది స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. మొదటి విడత 9 మండలాలు రెండవ విడత 11 మండలాలు మూడవ విడత 8 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ మున్సిపల్ ఎన్నికలతో పోలిస్తే మరింత విస్తృతమైన ప్రక్రియ అని తెలిపారు. ఎన్నికల నిబంధనలు, ముఖ్యంగా రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై అధికారులు పిక్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ప్రభుత్వ ఉద్యోగులుగా, చట్టాన్ని అమలు చేసే బాధ్యత కలిగిన పౌరులుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన చట్టపరమైన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు తలొగ్గకుండా పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, అవసరమైన పత్రాలు, జిరాక్స్ కాపీలు, కుల ధ్రువీకరణ పత్రాలు, అభ్యర్థుల అర్హతలు, ఇతర ఎన్నికల నిబంధనలపై రిటర్నింగ్ అధికారులు పూర్తి స్పష్టత కలిగి ఉండాలని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై సరైన సమాచారం అందించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. నామినేషన్ పత్రాలు, అఫిడివిట్లు, వయ్యానికి సంబంధించిన డిక్లరేషన్లు పరిశీలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పరిశీలన ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనేది ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అధికారి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, గ్రామ పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

చిక్కారో! చచ్చారే!

మండల ప్రాదేశిక సభ్యుల ఎన్నికలు పూర్తి అయి వారం రోజులు అవుతుంది. ఈ ఎన్నికల ప్రభావం నుండి వివిధ పార్టీలకు చెందిన ఇంకా తేరుకోలేదు. మరో వారం రోజుల్లో సర్పంచ్ ల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ రాబోతూ ఉంది. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సమాలోచనలలో మునిగితేలుతున్నారు.



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 11: సర్పంచి పదవులకు సంబంధించి మరో వారం రోజుల్లో నోటిఫికేషన్ రాబోతూ ఉండటంతో అభ్యర్థులను ఎవరిని నిలబెట్టాలా! అని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అభ్యర్థుల వేటలో పడుతున్నారు. వారం రోజుల క్రితం జరిగిన ఎంపిటిసి ఎన్నికలలో జరిగిన ఖర్చులను గురించి పార్టీలకు చెందిన నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. అన్ని పార్టీల కు చెందిన నాయకులకు ఎంపీటీసి ఎన్నికలలో ఖర్చులు తడిసి మోపెడు అయ్యాయి. ప్రధానంగా మద్యం సీసాల ఖర్చులకే నాయకుల జేబులకు చిల్లులు పడ్డాయి. ఈ తరుణంలో సర్పంచ్ పదవులకు ఎన్నికల గడువు సమీపిస్తూ ఉండటంతో, మళ్లీ ఖర్చులు పెరిగే అవకాశం ఉంటుందని నాయకులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఎన్నికలలో మహిళలకు ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయం హర్షనీయమే అయినప్పటికీ, మహిళలను పక్కనపెట్టి, పురుష పుంగవులే మొన్న జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో పోటీపడ్డారు. నామినేషన్ల ఘట్టంలో సంతకాలు పెట్టడం వరకే మహిళలు పరిమితమయ్యారు అన్నది నగ్న సత్యం. తర్వాత జరిగిన ఎన్నికలలో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులే గ్రామాలలో ప్రచారం నిర్వహించి, తమ పౌరుషత్వాన్ని చాటుకున్నారు. చివరకు త్వరలో జరగబోయే సర్పంచి ఎన్నికలలో కూడా నాయకులు ఇదే పంతాను అనుసరించబోతున్నారు. బండి ఆత్మకూరు మండలంలో సర్పంచి పదవులకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే.... ఏ కోడూరు జనరల్ మహిళ, బి కోడూరు జనరల్, బండి ఆత్మకూరు బీసీ జనరల్, భోజనం ఎస్సీ మహిళ, చిన్నదేవలాపురం జనరల్ మహిళ, లింగాపురం, ఈర్నపాడు జనరల్, అడమల కాల్వ బీసీ మహిళ, పార్నపల్లె జనరల్, పెద్దదేవలాపురం ఎస్టి మహిళ, సంతజూటూరు జనరల్ మహిళ, సింగవరం ఎస్సీ జనరల్, ఎర్రగుంట్ల బీసీ జనరల్, గాలి చెన్నయ్యపాలెం జనరల్, కాకునూరు ఎస్సీ మహిళ, నారాయణపురం ఎస్సీ జనరల్, రామాపురం జనరల్ మహిళ, సోమయాజుల పల్లె బీసీ జనరల్, పరమటూరు బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ప్రస్తుతం బీసీ ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన స్థానాలలో పోటీ చేసేందుకు చాలామంది వెనుకంజ వేస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికలలో పోటీ చేసేందుకు గ్రామాలలోని అగ్రకులాలకు చెందిన నాయకుల కనుసన్నల్లోనే సర్పంచి పదవులకు పోటీ చేసేందుకై ఎన్నికల రంగంలో దూకాల్సి ఉంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలామంది ఎన్నికల పోటీలో దిగేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే, గ్రామంలోని ప్రధాన నాయకులను నమ్ముకొని, ఆస్తులను సైతం అమ్ముకొని , చాలామంది బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు దివాలా తీశారు. సర్పంచ్ ఎన్నికలలో గెలిచినప్పటికీ, తర్వాత విందులు వినోదాల పేరిట లక్షల రూపాయలలో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులను అగ్రకులాలకు చెందిన నాయకులు నిండా ముంచేశారు.ఆస్తులను అమ్ముకొని సర్పంచ్ పదవులను అలంకరించినప్పటికీ, గ్రామాభివృద్ధి విషయం పక్కన పెడితే, ఆర్థికంగా ఎదిగింది మాత్రం సున్నా! ప్రస్తుతం జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో ఇదే తీరు ఉంటే, ఎస్సీ బీసీ ఎస్టీ కులాలకు చెందిన నాయకులు ఈ ఎన్నికలలో ఆర్థికంగా నిండా మునిగిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఎన్నికలలో పోటీ చేసే బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులు అగ్రకులాల నాయకుల చేతికి చిక్కారో! చచ్చారే!

పంట కోత ప్రయోగాలపై ఒకరోజు శిక్షణ.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రమైన రుద్రవరం సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో పంట పొలాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రాల సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుద్రవరం మండలం అసిస్టెంట్ స్ట్రాటికల్ అధికారి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని 19 రెవెన్యూ గ్రామాలలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు సాగు చేసిన పంటలలో పంట కొత ప్రయోగాలపై సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పంట కొత ప్రయోగాల వలన వివిధ రకాల పంటలలో ఎంపిక చేసిన సర్వే నెంబర్లలో 5లి5 మీటర్ల పొడవు వెడల్పు వ్యాసార్థములో పంట కొతప్రయోగాలు చేసి



దిగుబడులు ఏ విధంగా వస్తున్నాయో తెలుసుకోవడం మరియు ఇన్సూరెన్స్ వంటి పథకాలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

కంపమల్ల సర్పంచ్ బరిలో గోదుల.రవిప్రకాశ్ రెడ్డి సతీమణి శారదారెడ్డి

-గ్రామంలోని ప్రతి వీధి సమస్యపై అవగాహన.. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగారి సతీమణి శారదారెడ్డి

బనగానపల్లె, నవంబర్ 11,పల్లెవెలుగు కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో యువ నాయకుడు గోదుల రవిప్రకాశ్ రెడ్డి సతీమణి శారదారెడ్డి నిలిచేందుకు సిద్ధమవుతున్నారు.

కోవీడు సంభవించినప్పుడు గ్రామంలో ఎఓక్క కుటుంబం పస్థులు ఉండకుండ ముడు దపాలుగా బియం బస్తాలు ఉప్పుపప్పు కురగాయలు అన్ని ఇచ్చి ఆదుకున్న కుటుంబం ఎపదవి లేనప్పుడు అన్ని చేశారంటే ఒకపదవి ఇచ్చి బాద్యత మీదపేడితే ఇంక్క ఎంతచెచ్చాడో అలోచించండి ఎపదవిలేకపోయిన కుంట్టకట్టా రోడ్డు ఏర్పాటు వేశారు గ్రామంలోని ప్రతి ప్రాంతం, ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన వ్యక్తిగా శారదరెడ్డికి చేయాలనే ఆలోచనతో భార్య భర్తలు ముందుకు స్థానికంగా గుర్తింపు ఉంది. గ్రామంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉంది? ఏ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది? ఏ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి? ఎక్కడ వీధిలైట్లు పనిచేయడం లేదు? ఏ ప్రాంతంలో విద్యుత్ లీకేజీ సమస్య ఉంది? ఎక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది? అనే అంశాలపై రవిప్రకాశ్ రెడ్డి సతీమణి శారదారెడ్డికి స్పష్టమైన అవగాహన ఉందని ఆమే అనుచరులు పేర్కొంటున్నారు. కవలం ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్లడం కాకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి



మార్గాలు తీసుకొస్తారో వేచి చూడాలి!

జూలేపల్లె ఎంపీటీసీగా కూటమి టీడీపీ అభ్యర్థి గుద్దేటి శ్రావణి విజయం.

రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన విజేత.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామ ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని శ్రీమతి గుద్దేటి శ్రావణి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



భేటీలో నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ గుద్దేటి శ్రావణి మంత్రి ఫరూక్ కి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు అందుకున్నారు. గ్రామంలో కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తల శ్రమను కొనియాడిన మంత్రి ఫరూక్ , గుద్దేటి శ్రావణి గారికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. జూలేపల్లె గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీమతి గుద్దేటి శ్రావణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన జూలేపల్లె గ్రామ ప్రజలకు, ఓటర్లకు, రాత్రింపగలూ శ్రమించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గ్రామాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో ఓబులేరెడ్డి, జి.మనోహర్ రెడ్డి,జి .శివరామిరెడ్డి, సుదర్శనరెడ్డి,జి.వెంకట సుబ్బారెడ్డి, రెడ్డి రవి, రామకృష్ణ గౌడ్, పెద్ద సుబ్బారావు,రవి చౌదరి , మహేష్, చౌడయ్య, సుబ్బయ్య , మహేష్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

తొక్కిసలాటలో ప్రాణ రక్షణ పై అవగాహన

మహానంది, పల్లె వెలుగు తొక్కిసలాట అగ్నిమాపక సిబ్బంది, అగ్నిమాపక అధికారుల క్షతగాత్రులను చికిత్స కోసం తరలించే విధానాన్ని,







ఆధ్వర్యంలో భక్తులకు అవగాహన కల్పించారు. బుధవారం మహానంది క్షేత్రంలో జిల్లా అగ్నిమాపక అధికారులు శంకర ప్రసాద్,రఘునాథ ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, వైద్య, దేవస్థానం సిబ్బందికి ఉత్సవాల సమయంలో జరిగే తొక్కిస్తాలాటల నుంచి భక్తులు తీసుకునే జాగ్రత్తలపై వివరించారు.భక్తులకు, ప్రజలకు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వారిని బయటకు తీసేందుకు చాకచక్యంతో వ్యవహరించే తీరుపై అవగాహన కల్పించారు. ఆలయం లోపల, బయట అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించి భక్తులకు, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి,జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి, ఎస్ ఐ ఎల్. శివాంజల్, ఏఈవో మధు, ఎంపి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, ప్రజలు భక్తులు సమయంలో ప్రాణ రక్షణ కలిగించుకునే విధానంపై సూచనలిస్తూ తొక్కిసలాట జరగకుండా, పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

వెలుగోడు, నవంబర్ 11 వెలుగోడు పట్టణంలోని



స్థానిక జడ్పీ స్కూల్ నందు స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలందించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎస్. మోయినుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి, విద్యా సంస్కరణలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పునాదులు వేశారని గుర్తుచేశారు.విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ పురోగతికి, దేశ నిర్మాణానికి ప్రధాన సాధనమని, విద్య ద్వారానే సమానత్వం, సామాజిక చైతన్యం, విజ్ఞానం పెంపొందుతాయని వక్తలు వివరించారు. నేటి విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.ఎన్. సర్దార్, హబీబున్నీసా, అన్వర్ బాషా, నాజిస్ ఖాతూన్, రంగన్న, మోరన్ కుమార్ తదితరులు పాల్గొని జాతీయ విద్యా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

శ్రీ మార్నీళ్ల చెలిమే దేవస్థానంలో కార్తీక మాస ఏర్పాట్లు



బనగానపల్లె, నవంబర్ 11,పల్లెవెలుగు మండలంలోని యాగంటి దేవస్థానం సమీపంలో ఉన్న శ్రీ మార్నీళ్ల చెలిమే దేవస్థానంలో కార్తీకమాసవానికి ఏర్పాట్లు పూర్తయినట్లు చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ్మోహన్ రెడ్డి, సభ్యులు బి .రామకృష్ణారెడ్డి, బి .రమణారెడ్డి బుధవారం తెలిపారు . పార్వతి దేవి స్నానం చేసిన చెలిమి దేవస్థానంలో కార్తీక మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్తీకమాసంలో 4 సోమవారాలు ఆకు పూజ, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. 4 శుక్రవారాలు అమ్మవారికి కుంకుమార్చన, ఆకు పూజతో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీ కార్తీక పౌర్ణమి రోజు కార్తిక దీపోత్సవం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు వారు తెలిపారు . దేవస్థానంలో అభివృద్ధి పనులు- మార్నీళ్ళ దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి వంటశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెట్లకు మట్టి పోసి అరుగులు నిర్మించడం, చెలిమే దేవస్థానంలో కొండల్లో నోరులేని మూగాలజీవాల దాహార్తి తీర్చేందుకు తొట్టి నిర్మించి ట్యాంకర్లతో నీళ్లు తోరడం జరుగుతున్నదని తెలిపారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు కూర్చోవడానికి చెట్లకు సిమెంటు బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వర్షాలు లేక చెట్లు ఎండిపోతుండంతో ట్యాంకర్లతో నీళ్లు తోలడం జరుగుతుందని తెలిపారు . ముఖ్యంగా చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం గుడికి వచ్చే వృద్ధులకు, అనాధలకు వసతులు కల్పించి వారికి అన్నదానం చేయడం జరుగుతున్నాదని వారు తెలిపారు

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

బనగానపల్లె , నవంబర్ 11, పల్లెవెలుగు పట్టణంలోని మంగళవారం పేటకు చెందిన ఎం లత కుటుంబ కలహాలతో ఉరివేసుకొని మృతి చెందినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు బుధవారం లత ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు సీఐ తెలిపారు కోడుమూరుకు చెందిన లతను బనగానపల్లె పట్టణంలోని మంగళవారం పేటకు చెందిన చంద్రశేఖర్ తో



ఏడున్నర సంవత్సరాల క్రితం వివాహం అయింది కుటుంబ కలహాలతో లత ఉరివేసుకొని మృతి చెందినట్లు సీఐ తెలిపారు మృతురాలికి ఒక కూతురు కుమారుడు ఉన్నారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉరి వేసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య



బనగానపల్లె , నవంబర్ 11, పల్లెవెలుగు మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వడ్డే దుర్గ(34) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు నందివర్గం ఎస్సై భూపాలుడు తెలిపారు. బుధవారం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వడ్డే దుర్గ ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. తాగుడుకు బానిసై భార్యతో ఘర్షణపడి మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు.

పారిశుద్ధ్యంపై కమిషనర్ స్పెషల్ ఫోకస్.

రైతునగరంలో క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని రైతునగరంలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న బుధవారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ, రహదారుల పరిశుభ్రత, చెత్త తొలగింపు పనులను తనిఖీ చేశారు. పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనులను నిరంతరం



పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు మురళీధర్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పౌర సేవలపై అసంతృప్తి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 11 : బండి ఆత్మకూరు మండలంలో పౌర సేవలపై జిల్లా అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది.స్వర్ణ గ్రామ కార్యాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ సర్వేలో ప్రజా సంతృప్తి స్థాయిని చేరుకోలేకపోయిన బండి ఆత్మకూరు మండలంలోని నాలుగు గ్రామాల కార్యాలయాల సిబ్బందికి జిల్లా జీఎస్డబ్ల్యూఎస్ డీడీ లలితా బాయి మెమోలు జారీ చేశారు.మండలంలోని బండి ఆత్మకూరు-1, బి.కోడూరు, నారాయణపురం, సింగవరం గ్రామాల్లో స్వర్ణ గ్రామ కార్యాలయాల సిబ్బందికి తాఖీదులు జారీ చేశారు.స్వర్ణ గ్రామం ద్వారా అందుతున్న సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ పథకాలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు, ఉద్యోగులు అందుబాటులో ఉంటున్నారా? లేదా ?,కార్యాలయ సిబ్బంది పనితీరు ఎలా ఉంది? సేవల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? అనే అంశాలపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సమాచారం సేకరించినట్లు తెలుస్తుంది.నాలుగు గ్రామాల సచివాలయ కార్యాలయాల్లో ప్రజా సంతృప్తి స్థాయి ఆశించిన మేరకు లేకపోవడంతో జిల్లా అధికారులు స్పందించారు. విధి నిర్వహణలో అలసత్వం తో పాటు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేసి వారి నుండి వివరణ కోరారు. ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన ఫలితాలు సాధించేలా సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అధికారులు సచివాలయ సిబ్బందికి పంపిన తాకిదులలో ఆదేశించినట్లుగా తెలుస్తోంది.

మహిళా సాధికారతకు వనస్య వేదిక.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు, స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించేందుకు నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణంలో వనస్య అనుభూతి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులు స్వయంగా తయారుచేసిన సహజ ఆహార పదార్థాలు, చేనేత వస్త్రాలు, సంప్రదాయ హస్తకళా వస్తువులు, గృహోపయోగ వస్తువులు తదితర ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు తమ నైపుణ్యంతో తయారుచేసిన వస్తువులకు తగిన గుర్తింపు, మార్కెట్ లభించేలా ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తయారుచేసే ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేయడం, వాటి విక్రయాలను పెంచడం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వివరించారు. స్థానికంగా తయారయ్యే వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మహిళల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించడంతో పాటు స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. నంద్యాల జిల్లా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలోని వనస్య అనుభూతి కేంద్రాన్ని సందర్శించి మహిళా సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ విజ్ఞప్తి చేశారు.

భూ సమస్యలు పరిష్కరించాలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 22ఎ భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.



బుధవారం మానవ వనరుల అభివృద్ధి శిక్షణా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్‌తో కలిసి రెవెన్యూ అంశాలపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు త్వరగా అందజేయాలని సూచించారు. రీసర్వేలో భాగంగా ఈ నెలాఖరులోగా భూముల నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నవంబరులో 17 గ్రామాలకు, డిసెంబరులో 27 గ్రామాలకు పాసుపుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మనీషా, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ శ్రీరామ్ మోహన్, ఆర్డీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారిణి హాసిని ని అభినంధించిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 11,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారిణి ణ. హాసిని 52వ జూనియర్ జాతీయస్థాయి మహిళల కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఎంపిక కావడం పట్ల అభినందించిన బీసీ ఇందిరా రెడ్డి ఇప్పటికే నాలుగుసార్లు జాతీయస్థాయిలో పాల్గొన్న హాసిని, ఐదోసారి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం విశేషమని కొనియాడారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న హాసిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.

గుర్తుతెలియని వ్యక్తి కుళ్లిపోయిన మృతదేహం లభ్యం.!

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం నంది పల్లె గ్రామంలోని పంట పొలాల్లో





గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయి లభ్యమైంది. బుధవారం మహానంది పోలీసులకు వీఆర్వో పటాన్ సల్మాన్ ఖాన్ సమాచారం అందజేశారు. నంద్యాల ఏఎస్పీ సుస్మిత, రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై శివాంజల్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్ఐ శివాంజల్ వివరాల మేరకు.. నంది పల్లెలోని సానేశ్వర రెడ్డి రైతు వరి పొలంలో కోత మిషన్ తో కోతకోస్తుండగా కుళ్లిపోయిన మగ వ్యక్తి మృతదేహం కనిపించిందని విఆర్ఓ తెలిపారన్నారు. మృతుడు పిచ్చి,పిచ్చి మాటలతో పోలాల్లో తిరిగేవాడు అన్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని పేర్కొన్నారు.

నన్నూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనుమానాస్పద

మృతి: అత్తగారింటి వారిపై తండ్రి ఫిర్యాదు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఓర్వకల్లు, మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం కలకలం రేపింది. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నన్నూరు గ్రామానికి చెందిన నిద్రము మల్లయ్య రెండో కుమారుడు నిద్రము సురేష్ కుమార్ (35) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం గ్రామంలోనే ఖాళీగా ఉంటున్నాడు. సురేష్ కుమార్‌కు సుమారు ఆరేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన జి. శ్రీనివాసులు కుమార్తె శిరీషతో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు.
పెళ్లయిన ఏడాది పాటు వీరి కాపురం సజావుగానే సాగినప్పటికీ, ఆ తర్వాత దంపతుల మధ్య విభేదాలు తలెత్తాయి. తరచూ గొడవలు జరగడంతో శిరీష తన పుట్టింటికి వెళ్లిపోయింది.





బాధ్యతను కావ్యరానికి తీసుకువచ్చేందుకు సురేష్ వెళ్లగా, మామ శ్రీనివాసులు, అత్త అరుణమ్మ, బావమరుదులు రమేష్, మహేష్, బంధువు వెంకటరాముడు కలిసి అతడిపై దాడి చేసి పంపించివేశారు. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించి దంపతులకు వేరు కాపురం పెట్టించారు.
ఈ క్రమంలో బుధవారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో సురేష్ కుమార్ ఇంట్లోని దూలానికి ఉరివేసుకుని చనిపోయాడని కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. తండ్రి మల్లయ్య వెళ్లి చూడగా, అప్పటికే మృతదేహాన్ని ఇంటి ముందున్న అరుగుపై పడుకోబెట్టి ఉంచారు. తన కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని, అత్తగారింటి వారే ఏదైనా చేసి చంపేసి ఉంటారని లేదా మరేదైనా కారణం ఉండవచ్చని తండ్రి మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.
తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు ఎస్సై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి సమగ్ర విచారణ చేపట్టారు.

ప్రజావిశ్వాసం కోల్పోవడం వల్లే ఎన్నికల్లో కూటమి పార్టీల కుతంత్రాలు.....,

-ఓటర్ల హక్కులను కాలరాసి ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన కూటమి ప్రభుత్వం.....,
-స్థానిక సంస్థల ఎన్నికల్లో దౌర్జన్యకాండను నిరసిస్తూ రాస్తారోకో.....,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 11 రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా విశ్వాసం కోల్పోయిన నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల నుండి పోలింగ్ ,కౌంటింగ్ వరకు పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకం సృష్టించి ఓటర్ల మనోభావాలను దెబ్బతీశారని, ప్రజాస్వామ్యానికి పాతరేసారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఐ, సిపిఎం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం సోమప్ప సర్కిల్ నందు రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టి ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజల పాత్ర ఏమీ లేదని, పోలీసులు, కూటమి అరాచక శక్తుల పాత్రే ఉందని, అటువంటప్పుడు ఎన్నికలు ఎందుకని ప్రశ్నించారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజలను రానీయకుండా అభ్యర్థులను,ఏజెంట్లను భయపెట్టి నిర్బంధించి రిగ్గింగు,రీసైక్లింగ్ ద్వారా పోలింగ్ చేసుకున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమేనని వారు మండిపడ్డారు.డబ్బుల పంపకం, హెచ్చరికలు, పోలీసు కేసులు, బెదిరింపులకు పాల్పడి పూర్తి అప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నికలు జరుపుకున్నారని విమర్శించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా స్థానిక సంస్థల ఎన్నికలల్లో అక్రమాలు జరిగాయని వారు ఉంటే ఆ పార్టీ గెలుస్తోందని, అయినా టిడిపి





రిగ్గింగుకు పాల్పడిందంటే ప్రజలపై నమ్మకం కోల్పోయి భయపడుతోందన్నారు.
ఒకవైపు ఓట్లు కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యయుత ఆందోళనలు జరుగుతుంటే, మరోవైపు ఉన్న ఓట్లు వేసుకోనీయకుండా అప్రజాస్వామికంగా వ్యవహరించారని మండిపడ్డారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కోల్పోయి అధికార పార్టీ చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజానికం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోమేశ్వర్ రెడ్డి,మద్దిలేటి నాయుడు, సమీవుల్లా, దాదావలి, మాలిక్,విజయేంద్ర, వీరేష్,మల్లికార్జున గౌడ్, కాజా,ఇస్మాయిల్,రఫీక్, హనుమంతు,నరసింహులు, నాగరాజ్,నబిష, హుస్సేన్, రాజు, తదితరులు పాల్గొన్నారు

బల్లేకల్‌లో టీడీపీకి జోష్..

ఇద్దరు నేతల చేరిక.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం బల్లేకల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో మల్లెని ఈరన్న, మల్లెని సుదర్శన్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, నాయకులు శ్రీనివాసులు, ఉరుకుందు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు విద్యా సామగ్రి పంపిణీ

అంతర్జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా యంగ్ డెమోక్రట్స్ సేవా కార్యక్రమం

(పల్లె వెలుగు): నంద్యాల: అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పేట బాలికల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో యంగ్ డెమోక్రట్స్ నంద్యాల అసెంబ్లీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు పలకలు, పెన్సిళ్లు, రబ్బర్లు, పదునుపెట్టే పరికరాలు, నోటుపుస్తకాలతో పాటు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యంగ్ డెమోక్రట్స్ నాయకులు మాట్లాడుతూ ప్రతి బాలికకు నాణ్యమైన విద్య అందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. విద్య ద్వారానే





సమాజంలో సమానత్వం, చైతన్యం, అభివృద్ధి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యంగ్ డెమోక్రట్స్ నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు షాకీర్, నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు ఈసాక్ రాయల్, ఉపాధ్యక్షుడు సాయి, కార్యదర్శి హుస్సేన్, సంయుక్త కార్యదర్శి సల్మాన్, కోశాధికారి రుషాద్, కమిటీ సభ్యులు అఖిఫా, అలిజ, సాదుల్లాహ్ ఖాన్, మన్నాన్, ఉస్మాన్ గాని తదితరులు పాల్గొన్నారు.

హిక్మత్ (వివేకం) మస్లహా (శ్రేయస్సు) మీజాన్ (సమతుల్యత)

విజయవాడ, నవంబర్ 11 పల్లె వెలుగు:-) సమకాలీన ప్రపంచం మానవ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన దశను చూస్తోంది. విజ్ఞాన, సాంకేతిక రంగాలలో వస్తున్న అనూహ్యమైన మార్పులు మన దైనందిన జీవితాన్ని పూర్తిగా మార్చివేశాయి. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), రోబోటిక్స్, బయోటెక్నాలజీ, డిజిటల్ కమ్యూనికేషన్స్ వంటివి మానవ జీవితాన్ని ఎంతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దాయి. ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చేశాయి. అయితే, ఈ భౌతిక అభివృద్ధితో పాటే నైతిక, సామాజిక, మానసిక సవాళ్లు కూడా అంతే తీవ్రంగా ముంచుకొస్తున్నాయి. ఇలాంటి సంక్లిష్ట




బాధ్యతాయుతమైన మార్గంలో నడిపించడానికి 'హిక్మత్' (వివేకం), మస్లహా' (ప్రజా శ్రేయస్సు) 'మీజాన్' (సమతుల్యత) అనే ఇస్లామిక్ మూల సూత్రాలు అద్భుతమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నాయి. హిక్మత్ (వివేకం - ప్రజ్ఞ) ఇస్లామిక్ తాత్విక చింతనలో 'హిక్మత్' లేదా వివేకానికి అత్యున్నత స్థానం ఉంది. పవిత్ర ఖురాన్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, "ఆయన తాను కోరుకున్న వారికి వివేక జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. ఎవరికైతే ఆ జ్ఞానం లభిస్తుందో, వారికి అనంతమైన మేలు జరిగినట్లే" (ఖురాన్ 2:269) అని చెబుతోంది. ఇస్లాం దృష్టిలో జ్ఞానం అంటే కేవలం సమాచారాన్ని పోగుచేసుకోవడం కాదు. ఆ జ్ఞానాన్ని సరైన సమయంలో, సరైన పద్ధతిలో, సత్ప్రయోజనాల కోసం వినియోగించడమే అసలైన వివేకం. నేటి డిజిటల్ యుగంలో మన చుట్టూ సమాచారం ఇబ్బడిముబ్బడిగా ఉన్నప్పటికీ, వివేకం కొరవడుతోంది. ఆధునిక సాంకేతికత అత్యంత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించగలదు నిజమే, కానీ దానికి నైతిక పునాది లేకపోతే అది మానవాళికే పెను ముప్పుగా మారే ప్రమాదం ఉంది. ఒక పని 'చేయగలమా లేదా..? అని కాకుండా, అది 'చేయడం సబబేనా..? అని ప్రశ్నించుకోవాలని 'హిక్మత్' బోధిస్తుంది. నూతన ఆవిష్కరణలు కేవలం సాంకేతికంగానే కాకుండా నైతికంగా కూడా ఉన్నతంగా ఉండాలని ఇది ఆకాంక్షిస్తుంది. మస్లహా (ప్రజా శ్రేయస్సు - లోకకల్యాణం) ఇస్లామిక్ ధర్మశాస్త్రంలో 'మస్లహా' అనేది విశేషమైన ప్రాముఖ్యత కలిగిన సూత్రం. ఇది సామాజిక సంక్షేమానికి, మానవాళి మనుగడకు పెద్దపీట వేస్తుంది. మనిషి ప్రాణాన్ని, మేధస్సును, విశ్వాసాన్ని, ఆస్తులను, వంశాన్ని గౌరవించి రక్షించడమే ఇస్లామిక్ న్యాయశాస్త్రం (మకాసిద్ అల్-షరియా) ప్రధాన ఉద్దేశం. "ఎవరికీ హాని చేయకూడదు, ఇతరులు చేసే హానికి ప్రతీకారంగా ఎదుటివారికి నష్టం కలిగించకూడదు" అని మహమ్మద్ ప్రవక్త ఉద్బోధించారు. నేటి టెక్నాలజీ యుగంలో ఈ సూత్రం ఎంతైనా ఆచరణీయం. సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలు, డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థలు సమాజ గమనాన్ని నిర్దేశించే స్థాయికి ఎదిగాయి. ఇవి కొద్దిమంది గుత్తాధిపత్యంలో ఉంటే, సమాజంలో అసమానతలు మరింత పెరుగుతాయి. సాంకేతికత అనేది కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, సకల జనుల శ్రేయస్సు కోసం ఉపయోగపడాలని ఇస్లామిక్ దృక్పథం స్పష్టం చేస్తోంది. ఏ వివక్షా లేకుండా, అందరికీ అందుబాటులో ఉంటూ, ఎవరికీ ఎలాంటి హాని తలపెట్టని సాంకేతిక వ్యవస్థలు రూపుదిద్దుకోవాలని 'మస్లహా' సూచిస్తుంది. మీజాన్ (సమతుల్యత - ధర్మం) ఖురాన్‌లో అత్యంత స్పష్టంగా నొక్కిచెప్పబడిన మరో ప్రాథమిక భావన 'మీజాన్'. అంటే సమతుల్యత మరియు న్యాయం. "ఆయనే ఆకాశాన్ని ఎత్తుగా నిర్మించాడు, ఆయనే న్యాయపు త్రాసును (సమతుల్యతను) స్థాపించాడు" (ఖురాన్ 55:7) అని పవిత్ర గ్రంథం వివరిస్తోంది. జీవితంలోని ప్రతి అడుగులోనూ ఈ సమతుల్యత అవసరం. భౌతిక అవసరాలకు - ఆధ్యాత్మిక చింతనకు మధ్య, అభివృద్ధికి-నైతికతకు మధ్య, మానవ ఆశయాలకు-పర్యావరణ బాధ్యతలకు మధ్య ఒక చక్కని సమన్వయం ఉండాలని మీజాన్ తెలుపుతుంది. నేటి మానవుడు అసాధారణమైన సాంకేతిక విజయాలు సాధించినప్పటికీ, మానసిక ఒత్తిళ్లు, పర్యావరణ వినాశనం, క్షీణిస్తున్న మానవ సంబంధాల రూపంలో దానికి భారీ మూల్యం చెల్లిస్తున్నాడు. ఇదంతా జీవితంలో సమతుల్యత లోపించడం వల్ల వచ్చిన దుష్పరిణామమే. భౌతిక పురోగతి సాధిస్తూనే, నైతిక, ఆధ్యాత్మిక విలువలకు భంగం వాటిల్లని సమగ్ర జీవన విధానాన్ని ఇస్లాం ప్రోత్సహిస్తుంది. ముగింపు... హిక్మత్, మస్లహా, మీజాన్.. ఈ మూడు సూత్రాలను మేళవించినప్పుడు, ఆధునిక సాంకేతిక యుగాన్ని సరైన దారిలో నడిపించే ఒక అద్భుతమైన నైతిక చట్రం సిద్ధమవుతుంది. జ్ఞానాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించేలా 'హిక్మత్' దారిచూపితే, సామూహిక సంక్షేమానికి 'మస్లహా' పెద్దపీట వేస్తుంది. ఇక 'మీజాన్' ఆ ప్రక్రియలో న్యాయాన్ని, సమతుల్యతను కాపాడుతుంది. ఇస్లాం కేవలం కొన్ని ఆచారాలకు మాత్రమే పరిమితమైనది కాదు; ఇది వేగంగా మారుతున్న సాంకేతిక యుగంతో సహా సకల కాలాలకు దిశానిర్దేశం చేసే ఒక పరిపూర్ణ జీవన విధానం. ఆధునిక ఆవిష్కరణలను ఈ శాశ్వత నైతిక సూత్రాలతో జోడించడం ద్వారా, మానవాళి కేవలం వేగవంతమైన పురోగతినే కాదు.. ధర్మబద్ధమైన, సమతుల్యమైన, అందరికీ మేలు చేసే అభివృద్ధిని సాధించగలుగుతుంది. ఏ సమాజమైనా సాధించిన నిజమైన పురోగతిని.. వారికున్న సాంకేతిక శక్తితో కాకుండా, ఆ శక్తిని మానవాళి సంక్షేమం కోసం వారు ఎంత నైతికంగా ఉపయోగిస్తున్నారనే గీటురాయి పైనే కొలవాలి

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప పండితుడు

మౌలానా అబుల్ కలాం ఆజాద్

కొవ్వూరు, నవంబర్ 11 పల్లె వెలుగు:- కుటుంబం మక్కా నుంచి కలకత్తా (కోల్‌కతా)కు వలస వచ్చింది. ఆజాద్‌కు చిన్నప్పటి నుంచే చదువుపై అమితమైన ఆసక్తి ఉండేది. సాంప్రదాయ ఇస్లామిక్ విద్యతో పాటు ఉర్దూ, పర్షియన్, అరబిక్, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఆయన అనతికాలంలోనే పట్టు సాధించారు. చిన్న వయసులోనే కవిత్వం రాయడం, పత్రికలకు వ్యాసాలు పంపడం ప్రారంభించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాత్ర.. అల్-హిలాల్ పత్రిక.. బ్రిటిష్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ, ముస్లింలలో జాతీయవాదాన్ని రగిలించేందుకు 1912లో ఉర్దూ భాషలో 'అల్-హిలాల్' అనే వారపత్రికను స్థాపించారు. ఈ పత్రిక ద్వారా హిందూ-ముస్లిం ఐక్యతను బలంగా సమర్థించారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా.. 1923లో కేవలం 35 ఏళ్ల వయసులో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికై, ఆ పదవిని అధిష్టించిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించారు. 1940 నుంచి 1946 వరకు అత్యంత కీలకమైన సమయంలో ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఉద్యమాలు, జైలు జీవితం: ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. దేశ విభజనకు వ్యతిరేకం.. మతం ఆధారంగా దేశాన్ని విభజించడాన్ని ఆజాద్ తీవ్రంగా వ్యతిరేకించారు. పాకిస్థాన్ ఏర్పాటు వల్ల ఉపఖండంలో శాంతి కరువవుతుందని ఆయన ముందుగానే హెచ్చరించారు. తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలు.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ బాధ్యతలు చేపట్టారు. 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని ఆయన బలంగా ఆకాంక్షించారు. నేటి అత్యున్నత విద్యాసంస్థలైన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (××), ఖరగ్‌పూర్, ఐఐఎస్సీ (××ూఽ) వంటివి ఆయన హయాంలోనే రూపుదిద్దుకున్నాయి. అలాగే కళలు, సంస్కృతిని ప్రోత్సహించడానికి సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత నాటక అకాడమీలను స్థాపించారు. సాహిత్య కృషి.. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆజాద్ గొప్ప రచయితగా తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆయన రాసిన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' (×అఒఱు ఔఅఅం ళీతీవవఒశీఏ) పుస్తకం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను కళ్ళకు కడుతుంది. అహ్మద్‌నగర్ జైలులో ఉన్నప్పుడు ఆయన రాసిన లేఖల సంకలనం 'గుబార్-ఏ-ఖాతిర్' ఉర్దూ సాహిత్యంలో గొప్ప స్థానాన్ని సంపాదించింది. దేశానికి ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో ఆయనకు మరణానంతరం దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'ను ప్రదానం చేసింది. విద్యా రంగానికి ఆయన చేసిన విశేష కృషికి గౌరవార్థం ఆయన జయంతి అయిన నవంబర్ 11వ తేదీని భారతదేశం ప్రతీయేటా 'జాతీయ విద్యా దినోత్సవం'గా జరుపుకుంటోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫిబ్రవరి 22, 1958న, కన్నుమూసినప్పటికీ, ఆయన నెలకొల్పిన విద్యాసంస్థలు, ఆయన పెంపొందించిన లౌకికవాద భావాలు ఆధునిక భారతదేశ నిర్మాణంలో సజీవంగా నిలిచి ఉన్నాయి



(కొటికలపూడి సూర్యనారాయణ) మౌలానా అబుల్ కలాం ఆజాద్ నవంబర్ 11, 1888న మక్కాలో జన్మించారు. ఆయన అసలు పేరు అబుల్ కలాం గులాం మొహియుద్దీన్ అహ్మద్ బిన్ ఖైరుద్దీన్ అల్-హుస్సేనీ. 'ఆజాద్' అనేది ఆయన కలం పేరు. స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మా గాంధీకి అత్యంత సన్నిహితుడిగా, హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఆజాద్, ఆధునిక భారతీయ విద్యావ్యవస్థకు పునాదులు వేశారు. బాల్యం, విద్యాభ్యాసం
ఆజాద్ తండ్రి మౌలానా సయ్యద్ ముహమ్మద్ ఖైరుద్దీన్ ఒక గొప్ప విద్వాంసుడు. 1890లో వారి

మురికి కాలువలా.. తలపిస్తున్న రహదారి



కాట్రేనికోన, నవంబర్ 11 పల్లె వెలుగు:- మండల కేంద్రమైన కాట్రేనికోన ఒకటవ వార్డు డైలీ మార్కెట్ వీధిలోని రహదారి పూర్తిగా గోదారిని తలపిస్తోంది. తుఫాన్ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఇక్కడ పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. వర్షపు నీరు సాఫీగా వెళ్లే మార్గాల్లో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టడమే ఈ దుస్థితికి ప్రధాన కారణం. దీనికి తోడు యాభై లక్షల రూపాయల వ్యయంతో ఇక్కడ చేపట్టిన ప్లాట్ఫార్మ్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం కూడా నీరు నిల్వ ఉండటానికి మరో కారణంగా మారింది. నీరు ప్రవహించకుండా అడ్డుపడుతున్న ఆక్రమణలను తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. దోమల దాడితో అంటువ్యాధుల బారిన పడుతున్నామని పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించి, మురుగు నీరు బయటకు పోయేలా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

డ్రైనేజీ కట్టారు.. గోతులు పూడ్చటం మరిచారు..!

తాళ్లపూడి, నవంబర్ 11 పల్లె వెలుగు:- మండల కేంద్రమైన తాళ్లపూడిలో పాత ఎమ్మార్వో కార్యాలయం దారిలో నెలకొన్న సమస్య ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారింది. సిసి రోడ్డు



మధ్యలో ఇటీవల డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. ఈ అభివృద్ధి పనుల దృష్ట్యా ఆ రహదారిలో రాకపోకలు నిలిపివేయడంతో, ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణం సాగించారు. ఎట్టకేలకు సంబంధిత అధికారులు డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేశారు. అయితే, డ్రైనేజీ వెంబడి రోడ్డు అంచున తవ్విన గోతులను పూడ్చకుండా గాలికి వదిలేయడం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. రోడ్డు అంచున మిగిలిపోయిన ఈ గోతులు ప్రయాణికులకు అత్యంత ప్రమాదకరంగా మారాయి. రాత్రి వేళల్లో చీకటి సమయంలో పొరబాటున రోడ్డు అంచున ప్రయాణిస్తే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడక తప్పదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చిన్నపాటి ఏమరుపాటు ఉన్నా నేరుగా గోతుల్లో పడిపోయే దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై తక్షణమే సంబంధిత అధికారులు దృష్టి సారించి, రోడ్డు అంచున ఉన్న గోతులను పూర్తిగా పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

జడ్పీటీసీ జీను మణిబాబుకు, ఘన సత్కారం

జగ్గంపేట, నవంబర్ 11 పల్లె వెలుగు:- ఈ సందర్భంగా పీలా మహేష్ తదితరులు



మాట్లాడుతూ 16,190 ఓట్ల భారీ మెజారిటీ రావడం జగ్గంపేట చరిత్రలో రికార్డు అని, ఇది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాలన, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాయకత్వంపై ప్రజలకున్న అపారమైన నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు. జడ్పీటీసీగా జిల్లాలోనే అత్యధికంగా 16,190 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన జీను మణిబాబును బుధవారం స్థానిక జేవియర్ సర్కిల్ వద్ద శివశక్తి మినీ వ్యాన్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. యూనియన్ అధ్యక్షులు పీలా మహేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, స్వీట్లు పంచుకుని విజయోత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. జ్యోతుల నెహ్రూ అంటేనే అభివృద్ధికి మారుపేరని, ఆయన కృషితోనే నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, మౌలిక వసతులు సాధ్యమయ్యాయని స్పష్టం చేశారు. కార్మికులు, డ్రైవర్లు, సామాన్య ప్రజల కష్టం తెలిసిన, ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు నెహ్రూ అని అన్నారు. జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ తన కార్యదక్షత, కార్యకర్తలను అక్కున చేర్చుకునే మనస్తత్వంతో యువతకు స్ఫూర్తిగా నిలిచారని, పార్టీకి కొత్త ఉత్సాహం తెచ్చారని ప్రశంసించారు. వీరి నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని, తమ సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీటీసీ జీను మణిబాబు మాట్లాడుతూ ఇంతటి అఖండ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు, యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నెహ్రూ, నవీన్ ఆశీస్సులతో మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, కార్మికులు, డ్రైవర్లకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీలా మహేష్, మండపాక వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రవిరాజు, జనపరెడ్డి రాంబాబు, శ్రీను, రామవరం శేఖర్, గంగాధర్, కె దుర్గాప్రసాద్, రాజా, శివశక్తి మినీ వ్యాన్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సర్పంచ్ బరిలో నామన పరమేశ్వరరావుకే ప్రజల మద్దతు



తాళ్లపూడి, నవంబర్ 11పల్లె వెలుగు:-గ్రామ సర్పంచ్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తాళ్లపూడి ప్రజలు సర్పంచ్ అభ్యర్థిగా నామన పరమేశ్వరరావుకే పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారు. సరైన విజన్ ఉన్న నాయకుడు ఆయనేనని, ఆయనే సర్పంచ్‌గా ఉండాలని స్థానికులు బలంగా కోరుకుంటున్నారు. నామన పరమేశ్వరరావు గత నలభై ఏళ్లుగా తాళ్లపూడి గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి సిమెంటు రోడ్లు, పక్కా డ్రైనేజీలు, పాఠశాల భవనాలు సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టారు. ఆయన సుదీర్ఘ అనుభవం, గ్రామం పట్ల ఉన్న నిబద్ధత ఆయనను ప్రెసిడెంట్ పదవికి సరైన అభ్యర్థిగా నిలబెట్టాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో ఆయన చూపిన చొరవను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఆయన కుమారుడు నామన రవికుమార్‌ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు. ఇప్పుడు మరోసారి సర్పంచ్ ఎన్నికల బరిలో నామన పరమేశ్వరరావు నాయకత్వాన్నే కోరుకుంటూ, ఆయనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సమర్థుడని తాళ్లపూడి ప్రజలు ముక్తకంఠంతో చెప్తున్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com